సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ఎస్ మార్గ్ .బి ., ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

ఆర్.బి.ఐ/2019-20/48
యఫ్.ఐ.డి.డి./సీఓ. యఫ్.యస్.డి. బీసీ. నం.10/05.02.001/2019-20. ఆగష్టు 26, 2019

అధ్యక్షుడు/నిర్వాహక సంచాలకుడు మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారి
అన్ని ప్రభుత్వ & ప్రైవేట్ రంగ షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు

మేడమ్/డియర్ సర్,

**2018-19 మరియు 2019-20 సంవత్సరాలకు గాను పశుసంవర్ధక మరియు మత్స్యకార రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు (కెసిసి) కోసం సహాయక (సబ్-వెన్షన్) వడ్డీ పథకం**

పశుసంవర్ధక రైతులు మరియు మత్స్యకారులకు వారి మూలధన అవసరాల కోసం కెసిసి సదుపాయాన్నిపొడిగించడం గురించి ఫిబ్రవరి 04,2019 వ తేదీ నాటి మా సర్క్యులర్ యఫ్.ఐ.డి.డి./సీఓ. యఫ్.యస్.డి. బీసీ. నం.12/05.05.010/2018-19 ను మరియు కెసిసి పథకం కింద మత్స్య మరియు పశుసంవర్ధక రైతులకు వారి మూలధన అవసరాలను తీర్చడానికి 2 శాతం వడ్డీ రాయితీ మరియు సత్వరం తిరిగి చెల్లించినందుకు ప్రోత్సాహకంగా (పిఆర్ఐ) 3% చొప్పున ఒసగూర్చడానికి ప్రభుత్వ ఆమోదం ను తెలియజెప్పే మే 27, 2019 వ తేదీ నాటి మా లెటరు ను పరికించండి.

2. మత్స్య మరియు పశుసంవర్ధక రైతులకు రెండేళ్ల కాలానికి, అంటే 2018-19 మరియు 2019-20 వరకు, కింది నిబంధనలతో కిసాన్ క్రెడిట్ కార్డు సౌకర్యం కోసం వడ్డీ రాయితీ పథకం నిర్వాహణ మార్గదర్శకాలను భారత ప్రభుత్వం ఇప్పుడు జారీ చేసిందని సలహా ఇవ్వడమైనది:

i) 2018-19 మరియు 2019-20 సంవత్సరాల్లో సంవత్సరానికి 7% రాయితీ వడ్డీ రేటుతో పంట ఋణాలకై ఇపుడున్న KCC తో పాటు, పశుసంవర్ధక మరియు మత్స్య సంపదకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న రైతులకు వారి ఈ కార్యకలాపాలకు ప్రత్యేక కెసిసి ద్వారా ₹ 2 లక్షల వరకు స్వల్పకాలిక రుణాలు అందించడానికి, అరువులిచ్చే సంస్థలకు అంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు (పిఎస్బి) మరియు ప్రైవేట్ రంగ వాణిజ్య బ్యాంకులకు (వారి గ్రామీణ మరియు

సెమీ అర్బన్ శాఖలు ఇచ్చిన రుణాలకు సంబంధించి) సాలుకు 2 శాతం సహాయక వడ్డీ ని అందించాలని నిర్ణయించారు. ఈ 2 శాతం సహాయక వడ్డీ రైతుకు ఇచ్చిన పంట ఋణం మొత్తం పై పంపిణి చేసిన / తీసుకున్న తేదీ నుంచి పంట ఋణాన్ని రైతు తిరిగి చెల్లించే తేదీ వరకు లేదా బ్యాంకులు నిర్ణయించిన ఋణం యొక్క గడువు తేదీ వరకు ఏది ముందుగా అవుతుందో అది గరిష్టంగా వొక సంవత్సర కాలానికి లోబడి, సహాయక వడ్డీ మొత్తం లెక్కగట్టబడుతుంది. ఒక వేళ రైతులు పంట సాగు కోసం కెసిసి ని పొంది ఉండి మరియు పశుసంవర్ధక మరియు మత్స్య సంపదకు సంబంధించిన కార్యకలాపాల్లో పాలుపంచుకుంటే, పశుసంవర్ధక మరియు మత్స్య సంపద సంబంధిత కెసిసి మొత్తం పరిమితయిన ₹ 3 లక్షలకు లోపే ఉంటుంది.

ii) ఋణాలను సకాలంలో తిరిగి చెల్లించే రైతులకు సాలుకు 3 % అదనపు సహాయక వడ్డీను అందించడం – అంటే మూలధన ఋణం పంపిణి చేసిన తేదీ నుంచి ఆ ఋణాన్ని రైతు తిరిగి చెల్లించే తేదీ వరకు లేదా బ్యాంకులు నిర్ణయించిన ఋణం యొక్క గడువు తేదీ వరకు ఏది ముందుగా అవుతుందో అంటే ఋణం పంపిణీ చేసిన తేదీ నుండి గరిష్టంగా ఒక సంవత్సరానికి లోబడి ఉండాలి. పైన పేర్కొన్న విధంగా సకాలంలో ఋణాలను తిరిగి చెల్లించే రైతులకు 2018-19 మరియు 2019-20 సంవత్సరాల్లో స్వల్పకాలిక రుణాలు సాలుకు @ 4 శాతం నకే లభిస్తాయని కూడా ఇది సూచిస్తుంది. పశుసంవర్ధక/మత్స్య కార్యకలాపాలను నిర్వహించే రైతులు వారు తీసుకున్నస్వల్ప కాలిక పంట ఋణం మరియు మూల ధన ఋణం రెండింటిని సకాలంలో చెల్లిస్తేనే వారికి ఈ ప్రయోజనం సిద్ధిస్తుంది.

iii) వడ్డీ రాయితీ ని పశుసంవర్ధక/మత్స్య కార్యకలాపాలను నిర్వహించే రైతులకు వారి స్వల్ప కాలపంట రుణాలకు గరిష్టంగా ₹ 2 లక్షల వరకే అందించాలి. కెసిసి (పంట ఋణం) ని ఇంతకుమునుపే కలిగియున్న పశుసంవర్ధక/మత్స్య కార్యకలాపాలను నిర్వహించే రైతులు ఆ కార్యకలాపాల కోసం ఉప పరిమితి (సబ్-లిమిట్) ని పొందవచ్చు. అయితే స్వల్ప కాల రుణానికిచ్చే (అంటే పంట ఋణం + పశుసంవర్ధక/మత్స్య కార్యకలాపాల కిచ్చే మూలధన ఋణం) వడ్డీ రాయితీ మరియు సత్వర చెల్లింపు ప్రోత్సాహక సౌలభ్యం మొత్తం సాలుకు ₹ 3 లక్షల వరకే అందుబాటులో ఉంటుంది. అయితే పశుసంవర్ధక మరియు / లేదా మత్స్య కార్యకలాపాలను మాత్రమే నిర్వహించే రైతు గనుక అయితే ఒక్కొక్కరికి ₹ 2 లక్షల పరిమితికి లోబడి అటువంటి రాయితీ మరియు ప్రోత్సాహకం ఉంటుంది.

**వడ్డీ రాయితీ మరియు సత్వర చెల్లింపు ప్రోత్సాహక సౌలభ్యం పొందడంలో పంట ఋణ భాగం ప్రాధాన్యతను సంతరించుకుంటుంది, మిగతా భాగం పైన పేర్కొన్న పరిధికి లోబడి పశుసంవర్ధక మరియు/లేదా మత్స్య కార్యకలాపాలకు దక్కుతుంది. (**[ఉదాహరణలు]).

iv) సహాయ వడ్డీ పథకం క్రింద రైతులకు అవాంతరాలేమి కలగకుండా చూసేందుకై, 2018-19 మరియు 2019-20 సంవత్సరాల్లో పశుసంవర్ధక/మత్స్య కార్యకలాపాల నిర్వహణ కోసం స్వల్పకాలిక రుణాలు పొందటానికి ఆధార్ లింకేజీని తప్పనిసరిగ చేయాలని బ్యాంకులకు సూచిస్తున్నాము.

v) ఈ సహాయ వడ్డీ పథకం DBT మోడ్ లో 'ఇన్ కైండ్/సర్వీసెస్' క్రమంలో ఉంచబడాలి; మరియు 2018-19 నుండి ప్రాసెస్ చేసిన అన్ని స్వల్ప కాలిక పంట ఋణాలను ISS పోర్టల్/ DBT ప్లాట్ ఫాం పైకి తీసుకురావాలి. ఈ పథకం కింద లబ్ధిదారుల డేటాను కేటగిరీల వారీగా సేకరించాలి మరియు 2018-19 నుండి ఉత్పన్నమయ్యే క్లెయిమ్ లను పరిష్కరించడానికై వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ ISS పోర్టల్ ను ప్రారంభించిన తర్వాత దానిని పోర్టల్లో వ్యక్తిగత రైతు వారీగా నివేదించాలి.

2. పై పేర్కొనబడిన పథకం గురించి బ్యాంకులు తగినంత ప్రచారం ఇవ్వాలి, తద్వారా అర్హతగల్గిన రైతులు ఇతోధిక ప్రయోజనాలను పొందగలుగుతారు.

3. ఇంకా ఈ క్రింద ఇచ్చిన సలహాలను కూడా పాటించాలి:

i) 2018-19 మరియు 2019-2020 సంవత్సరాలకు గాను 2% సహాయ వడ్డీ కు సంబంధించి, బ్యాంకులు తమ క్లెయిములను అర్ధ సంవత్సర ప్రాతిపదికన అంటే సెప్టెంబర్ 30 తేదీ నాటి మరియు మార్చి 31వ తేదీ నాటి స్థితితో సమర్పించాలి. వీటిలో, ఉత్తరోత్తర క్లయిమునకు, స్టాట్యూటరి ఆడిటర్ సర్టిఫికేట్ తో, సహాయ వడ్డీ క్లెయిమ్ మార్చి 31 తో ముగిసిన సంబంధిత ఆర్థిక సంవత్సరానిదన్నది యదార్థం మరియు సరైనదన్న ధృవీకరణతో పంపాలి.

ii) 3 శాతం సత్వర చెల్లింపు ప్రోత్సాహకం నకు సంబంధించి, బ్యాంకులు 2018-19 మరియు 2019-20 సంవత్సరాల్లో చేసిన పంపిణిలకు సంబంధించి సంఘటితం చేసిన క్లెయిమ్స్ ను స్టాట్యూటరి ఆడిటర్లచే క్లెయిమ్ యదార్థం మరియు సరయినదని ధృవీకరిస్తూ ఒకేతూరులో సమర్పించాలి. 2018-19 మరియు 2019-20 సంవత్సరాలలో పంపిణిచేయబడి మరియు వరుసగా 2019-20 & 2020-21 నందు గడువు పూర్తయిన మిగిలిన క్లెయిమ్స్ ను, వాటిని విడిగా సంఘటితం చేసి అదనపు క్లెయిమ్ గా మార్క్ చేసి స్టాట్యూటరిఆడిటర్లచే యదార్థం మరియు సరైనదని ధృవీకరణ చేయబడాలి.

iii) 2% సహాయక వడ్డీ నకు మరియు 3% సత్వర చెల్లింపు ప్రోత్సాహకం నకు సంబంధించిన క్లయిములను అర్ధ సంవత్సరం / సంవత్సరం ముగిసేలోగా ఒక త్రైమాసికంలోపున పంపవచ్చు. 2018-19 మరియు 2019-20 సంవత్సరాలలో చేయబడిన పంపిణీలకు సంబంధించిన అదనపు క్లెయిమ్ లను వరుసగా జూన్ 30, 2020 మరియు జూన్ 30, 2021 లోపున పంపవచ్చు.

ఎగువన పేర్కొన్న క్లయిములను వరుసగా ఫార్మాట్ I మరియు ఫార్మాట్ II లలో (దీనితో జతపరచబడినవి) సాఫ్ట్ కాపీ (ఎక్సెల్ ఫార్మేట్) ను ఈ-మెయిల్

fsdco@rbi.org.in ద్వారా మరియు హార్డ్ కాపీని చీఫ్ జనరల్ మేనేజర్, ఆర్థిక సమగ్రత మరియు వికాస విభాగం, భారతీయ రిజర్వు బ్యాంకు, కేంద్రీయ కార్యాలయం, షహీద్ భగత్ సింగ్ మార్గ్, ఫోర్ట్, ముంబై-400001 కు పంపించాలి.

iv) అటువంటి ఆడిట్ చేయబడ్డ క్లయిముల నఖళ్ళు ను పశు సంవర్ధక మరియు డైరీ విభాగం, మత్స్యకార పశు సంవర్ధక మరియు డైరీ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం; మరియు వ్యవసాయ సహకార & రైతు సంక్షేమ విభాగం, వ్యవసాయం & రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారికి కూడా పంపించాలి.

మీ విధేయులు

(సోనాలి సేన్ గుప్తా)
చీఫ్ జనరల్ మేనేజర్